

TRUTH | TRUST | IMPACT

INB TIMES

VOICE OF THE PEOPLE



ప్రచురణ : తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : జి రాజేష్ | సంపుటి : 03 | సంచిక : 229 | పేజీలు : 06 | ఆదివారం 15 - 11 - 2026 | వెల : 4/-

తెలంగాణ గిగ్‌వర్కర్లకు
సామాజిక భద్రత, సంక్షేమ పథకం

- రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం
- సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం
- ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ
- అనంతరం గిగ్ వర్కర్లతో రాహుల్ ముఖాముఖి



హైదరాబాద్:

తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' వివిధవిధానాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు. వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ - మిగతా 2 లో



కాంగ్రెస్ హామీలపై ప్రశ్నించిన కేటీఆర్

- 'తెలంగాణ సొమ్ముతో వర్యటిస్తున్న రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి'
- కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నించిన కేటీఆర్
- 42 శాతం రిజర్వేషన్ల హామీ అమలుకు నోచలేదు
- కాంగ్రెస్ హామీల అమలుపై కేటీఆర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు

హైదరాబాద్:

హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ కార్యకారిణి అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తమకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత - మిగతా 2 లో

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు



- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- దేశంలో ప్రజాస్వామ్యం లేకపోతే రాహుల్ పాదయాత్ర ఎలా సాధ్యమైందన్న ఈటల
- ఎన్నికల మేనిఫెస్టో హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

హైదరాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో - మిగతా 2 లో

ఐదేళ్ల పాటు ఎల్‌నినో ప్రభావం!

- కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యే అవకాశం!!
- ఎల్‌నినో కారణంగా జరిగే నష్టాలపై ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అధ్యయనం చేసి నివేదికను విడుదల చేసింది
- అందులో ఎల్‌నినో ప్రభావిత రంగాల గురించి వివరించింది



ఢిల్లీ:

ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన ఉత్పాదకత, ద్రవ్యోల్బణం తదితర కారణాలతో రానున్న ఐదేళ్లలో జీడీపీ 1.8 నుంచి 2 శాతం వరకు క్షీణించొచ్చని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అధ్యయనం వెల్లడించింది. ఈ మేరకు ఎల్‌నినో ప్రభావం, దాని ద్వారా సంభవించే ఆర్థిక నష్టాల అంచనాలపై 'బలమైన ఎల్‌నినో' - వెరిగిపోని నష్టాలు' పేరిట తన - మిగతా 2 లో

రాజకీయాల్లో పోటీ.. అభివృద్ధిలో సహకారం



- మోదీతో సాన్నిహిత్యంపై దీకే శివకుమార్
- అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామన్న దీకే శివకుమార్
- మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందన
- రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్య

ఢిల్లీ:

రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి దీకే శివకుమార్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందిస్తూ.. రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్యానించారు. "రాజకీయాల్లో పోటీ - మిగతా 2 లో

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

- టాలీవుడ్ లో విషాదం
- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన గిరిబాబు
- 600కి పైగా చిత్రాల్లో నటించిన గిరిబాబు



ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్

- ఇబ్బంది పడుతున్న స్టూడెంట్స్
- 'ఆధార్' వ్యవస్థలో ఒక విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది
- రెండు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్ ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు

ఢిల్లీ:

భారత పౌరులకు ప్రత్యేక గుర్తింపుచ్చేందుకు రూపొందించిన 'ఆధార్' వ్యవస్థలో అరుదైన ఘటన వెలుగులోకి వచ్చింది. వేర్వేరు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్ కేటాయించబడటం గమనార్హం. ఈ సాంకేతిక తప్పిదం కారణంగా ఆ ఇద్దరు విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా - మిగతా 2 లో

అమరావతి మెగా రైల్వేస్టేషన్ రూట్



- గంటకు 160 కి.మీ వేగంతో వెళ్లేలా ట్రాక్!
- ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 58.1 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్
- కృష్ణా నదిపై 4.5 కిలోమీటర్ల మేర భారీ బ్రిడ్జి నిర్మాణం
- రాజధాని అమరావతి ప్రధాన రైల్వే స్టేషన్
- కొప్పర్తిపూరు వద్ద 230 ఎకరాల్లో భారీ రైల్వే టర్మినల్

అమరావతి:

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రైల్వే కనెక్టివిటీ కల్పించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. అమరావతి మీదుగా వెళ్లే రైల్వే లైన్ రూట్, రాజధాని ప్రధాన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే ప్రదేశం, భారీ టెర్మినల్ ప్రాంతాన్ని రైల్వే శాఖ దాదాపు ఖరారు చేసింది. గతంలో రూపొందించిన ప్రణాళికల్లో కొన్ని మార్పులు చేస్తూ తాజా రూపురేఖలను సిద్ధం చేశారు. రాజధాని ప్రాంతానికి పటిష్ఠమైన రోడ్డు, రైలు రవాణా వ్యవస్థను - మిగతా 2 లో



కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక 18 నుంచి భారీ వర్షాలు!


- బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం
- కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన
- సముద్రంలోకి వెళ్లకపడ్డని మత్స్యకారులకు హెచ్చరిక

అమరావతి:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం - మిగతా 2 లో

అసెంబ్లీ సమావేశాల్లో పెట్టుబడుల
రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నమోదు చేసుకుంటే వెంటనే పని ప్రారంభించేలా స్వీయ ధ్రువీకరణ విధానంలో అనుమతులిస్తామని నెలరోజుల్లో దీన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి:

రిలయన్స్ రూ.2.73 లక్షల కోట్ల ఎంవోయూపై సంతకం చేసింది.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నమోదు చేసుకుంటే వెంటనే పని ప్రారంభించేలా స్వీయ ధ్రువీకరణ విధానంలో అనుమతులిస్తామని నెలరోజుల్లో దీన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'పరిశ్రమలకు అనుమతుల్ని సులభతరం చేస్తున్నాం. అధికతాదు పరిశ్రమలకు 'డీమ్డ్ క్లాజ్' (అనుమతి లభించినట్లుగా భావించే నిబంధన) కింద స్వీయ ధ్రువీకరణతో కొన్ని అనుమతుల ఆటోమేటిక్‌గా ఇస్తాం. కొన్నింటికి నిపుణుల బృందాల్ని నియమించి వారి బాధ్యతతో అనుమతులిస్తాం. 20% పరిశ్రమలకు ప్రభుత్వం నిర్దిష్ట కాలపరిమితిలోపే రియల్‌టైమ్‌లో అనుమతులు ఇస్తుంది. పరిశ్రమ పెట్టడానికి ఇక్కడి కాళ్లరిగేలా తిరిగే పరిస్థితి ఉండదు' అని స్పష్టం చేశారు.31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమంలో, అనంతరం విలేకరుల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'భాగస్వామ్య సదస్సు, ప్రాంతీయ సమావేశాల ద్వారా రూ.9.89లక్షల కోట్ల పెట్టుబడులకు 303 అవగాహన ఒప్పందాలు చేసుకున్నాం. కియా పెనుకొండలో 2 బిలియన్ డాలర్ల విస్తరణను ప్రతిపాదించింది. - మిగతా 2 లో